# కారేపల్లిలో ప్రశాంతంగా ఏజెన్సీ బంద్



● ఆదివాసీ హక్కుల పరిరక్షణకు ప్రత్యేక చట్టం చేయాలి

**టీ మీడియా,ఆగస్ట్19,సింగరేణి(కారేపల్లి):**

ఆదివాసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన రాష్ట్రవ్యాప్త ఏజెన్సీ బంద్‌లో భాగంగా ఖమ్మం జిల్లా కారేపల్లి మండల కేంద్రంలో బంద్ ప్రశాంతంగా కొనసాగింది. బంద్‌కు వ్యాపార,వాణిజ్య సంస్థలతో పాటు పాఠశాలలు, కళాశాలలు, బ్యాంకులు స్వచ్ఛందంగా మద్దతు ప్రకటించినట్లు ఆదివాసీ సంఘాల నాయకులు తెలిపారు.కారేపల్లి మండల కేంద్రంలో తుడుం దెబ్బ,ఆదివాసీ సంఘాల నాయకులు బంద్‌లో పాల్గొని ఏజెన్సీ ప్రాంత ఆదివాసీల హక్కులను పరిరక్షించాలని నినాదాలు చేశారు.ఏజెన్సీ ప్రాంత ఉద్యోగాల విషయంలో ఆదివాసీలకు జరుగుతున్న అన్యాయంపై ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని నాయకులు విమర్శించారు.షెడ్యూల్డ్ ప్రాంతాల్లోని 29 శాఖలకు సంబంధించిన ఉద్యోగాలతో పాటు జీవో 3 పరిధిలోని ఉద్యోగాలన్నింటినీ కలిపి ఆదివాసీలకు న్యాయం జరిగేలా ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు.కానిస్టేబుల్ ఉద్యోగాల్లో జీవో 109 ప్రకారం తమకు రావాల్సిన 75 శాతం వాటాను అమలు చేయాలని కోరారు.ఏజెన్సీ ప్రాంతాలకు ప్రత్యేకంగా డీఎస్సీ నిర్వహించాలని,ఐటీడీఏల ద్వారా ఏజెన్సీ ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.1/70 చట్టాన్ని మరింత పకడ్బందీగా అమలు చేసి ఆదివాసీల భూములకు రక్షణ కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి కల్తి రాంప్రసాద్, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు బచ్చల వెంకటేశ్వర్లు,ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఖమ్మం జిల్లా నాయకుడు వట్టం నాగేశ్వరరావు,ఏఎస్‌యూ కార్యదర్శి ఎదలపల్లి శ్రీనివాస్,ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పునేం శివరాం,కార్యదర్శి ఈసాల రాంబాబు,ఈసం భాస్కర్,జబ్బ శివరాం తదితర ఆదివాసీ నాయకులు,యువత పాల్గొన్నారు.

# ఇళ్ల కమిటీలను రద్దు చేయాలని మంత్రికి వినతి



**టి మీడియా ,ఆగస్టు 19 ,కూసుమంచి :**

ఇందిరమ్మ ఇళ్ల కమిటీలను వెంటనే రద్దు చేయాలని కోరుచు తెలంగాణ వార్డు మెంబర్స్ ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి బుధవారం వినతిపత్రం అందజేశారు. కమిటీ లో గ్రామపంచాయతీ పాలకమండలి సభ్యులకి స్థానం లేనందున ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే ప్రభుత్వం స్పందించి వార్డు సభ్యులకి ప్రాధాన్యతనిస్తూ కమిటీలు స్థానం కల్పించాలని ఫోరం సభ్యులు ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో టీ డబ్ల్యూ ఎం ఎఫ్ జిల్లా బాధ్యులు గుండా ఉపేందర్ రెడ్డి, కూసుమంచి మండల ఇన్చార్జి కర్ల రామారావు, బాధ్యులు కట్ట అప్పారావు, చెరుకుపల్లి వీరయ్య, మంద నవ్య చంద్రశేఖర్ గౌడ్, అయితే గాని నవీన్, శంకర్ తదితరులు ఉన్నారు.

# సాగునీరు అందించాలి



● సిపిఎం కార్యదర్శి బండి రమేష్

**టీ మీడియా, ఆగస్టు 19,కూసుమంచి:**

ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా వర్షాలు కురవక పోవడంతో వ్యవసాయ సేద్యం కి సాగునీరు లేనందున రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే ఎస్. ఆర్ .ఎస్ .పి. కాలువల ద్వార పాలేరు జలాశయానికి నీటిని తరలించి సాగర్ ఆయకట్టు రైతులకు సాగునీరు అందించాలని సిపిఎం పార్టీ పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ డిమాండ్ చేశారు. మండల కేంద్రం కూసుమంచి లోని పద్మా రెడ్డి భవనం లో ( సిపిఎం కార్యాలయం ) పార్టీ నాయకులు ఎడవెల్లి రమణారెడ్డి అధ్యక్షతన బుధవారం జనరల్ బాడీ సమావేశం జరిగింది. సమావేశంలో రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ నాగార్జునసాగర్ నుండి నీటిలభ్యత లేనందున, ఇప్పటికే రైతులు సాగుచేసిన వరి పత్తి తదితర పంటలను కాపాడుకునేందుకు ఎస్సారెస్పీ కాలువల ద్వారా పాలేరు జలాశయం కు నీటిని తరలించి మండలంలోని పంటలకు సాగునీరు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. గత ఏడాది 24 569 ఎకరాలు పంట సాగు చేయగా, ప్రస్తుతం 17,561 ఎకరాలు మాత్రమే సాగు చేశారని, కూసుమంచి మండల వ్యాప్తంగా రైతులు తక్కువ సాగుచేసిన పంటలని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు

ఈసమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు శీలం గురుమూర్తి, బిక్కసాని గంగాధర్, కర్ణబాబు,గన్య నాయక్, మండల కమిటీ సభ్యులు, గ్రామశాఖ కార్యదర్శులు, పార్టీ సీనియర్ నాయకులు, సీనియర్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ పై రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేయాలి

● ఆదివాసి గిరిజన సంఘం.

**టీ మీడియా, ఆగస్టు19., చింతూరు:**

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 2024 ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ఆదివాసి ప్రజానీకానికి 100% ఉద్యోగ రిజర్వేషన్ చట్టం బద్ధత కల్పించి ఆదివాసి లకు న్యాయం చేస్తానన్న హామీని రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటుకు పంపించి ఆదివాసీల న్యాయం చేయాలని 1/ 70 చట్టం పరిరక్షణకు సుప్రీంకోర్టు లో ఇంప్లీట్ పిటిషన్ దాఖలు చేసి ఆదివాసీల పక్షాన రాష్ట్ర ప్రభుత్వం భాగస్వామ్యం కావాలని కోరుతూ ఒకరోజు నిరాహార దీక్షలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు.బుధవారం నాడు ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా చింతూరు మండల తాసిల్దర్ కార్యాలయం ముందు ఒకరోజు నిరాహార దీక్షలు చేపట్టడం జరిగింది. కార్యక్రమాన్ని ఆదివాసి సీనియర్ ఉపాధ్యాయులు పండ కృష్ణయ్య, ఆదివాసి మహిళ నాయకురాలు కారం సంకురమ్మ సిఐటియు మండల కార్యదర్శి పోడియం లక్ష్మణ్ ప్రారంభించిన ఈ సందర్భంగా పండ కృష్ణయ్య



మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో జీవో నెంబర్ 3 100% ఉద్యోగ రిజర్వేషన్ కల్పించబడిందని గతంలోని ప్రభుత్వాలు ఆదివాసీలు పక్షాన నిలబడి జీవో నెంబర్ 3 రక్షణ పై శ్రద్ధ పెట్టకపోవడం వల్లనే 2020లో 100% ఉద్యోగ రిజర్వేషన్ రద్దయిందని వన్ ఆఫ్ సెవెంటీ పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇంప్లీట్ పిటిషన్ దాఖలు చేయాలని డిమాండ్ చేశారు, ఆదివాసీల ప్రజానీకం శ్రేయస్సుకోసం పని చేస్తున్న పని బాలు పలుకుతున్న ముఖ్యమంత్రి అసెంబ్లీలో తీర్మానం చేసి ఆదివాసీల శ్రేయోభిలాషిగా తన విశ్వ నియతను ప్రదర్శించాలని తక్షణమే తీర్మానం చేసి పార్లమెంటుకు పంపించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు

**పోరాటాల ద్వారానే ఆదివాసి హక్కులు**

ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర అసెంబ్లీలో 100% ఉద్యోగ రిజర్వేషన్ తీర్మానాన్ని ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించి ఆదివాసులకు న్యాయం చేయాలని జరుగుతున్న న్యాయమైన పోరాటానికి చింతూరు ఆదివాసి జేఏసీ నాయకులు జల్లి నరేష్ పొడియం రామకృష్ణ, కాకా సీతారామయ్య మడివి రాజు, సాయిబాబు, పొడియం లక్ష్మణ్, మద్దతు తెలియజేశారు . కార్యక్రమంలో గిరిజన సంఘం మండల నాయకులు మల్లం సుబ్బమ్మ,ముట్టం రాజయ్య, మడకం చిన్నయ్య, సోడే లెనిన్, గుర్రం పిడకయ్య, మడకం కన్నయ్య, బడుగు కిట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ బంగారంతో ఫైనాన్స్ సంస్థకు టోకరా

● ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసిన సీసీఎస్ పోలీసులు

● 11 నకిలీ బంగారు ఉంగరాలు స్వాధీనం

● మరో ఇద్దరు పరారీ..

● గాలింపు ముమ్మరం




**టీ మీడియా,ఆగస్ట్19,సింగరేణి(కారేపల్లి),ఖమ్మం:**

నకిలీ బంగారు ఆభరణాలను అసలైన బంగారంగా నమ్మించి ఫైనాన్స్ సంస్థల్లో తాకట్టు పెట్టి రుణాలు పొందుతూ మోసాలకు పాల్పడుతున్న ముఠాకు ఖమ్మం సీసీఎస్ పోలీసులు చెక్ పెట్టారు.ఈ కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ ఎస్.రాజ్‌కుమార్ గౌడ్ తెలిపారు.ముత్తూట్ ఫైనాన్స్ బ్రాంచ్ మేనేజర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీసీఎస్ ఏసీపీ మహ్మద్ సర్వర్ పర్యవేక్షణలో పోలీసులు విచారణ చేపట్టారు.ఈ కేసులో ఇసంపల్లి సాయివంశీ (34), షేక్ మహబూబ్ (33),జూపల్లి రాము (35)లను అరెస్ట్ చేశారు.వారి నుంచి మొత్తం 35.8 గ్రాముల బరువున్న 11 నకిలీ బంగారు ఉంగరాలను స్వాధీనం చేసుకున్నారు.వాటి విలువ సుమారు రూ.4 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు.నిందితులు నకిలీ బంగారు ఆభరణాలను సిద్ధం చేసుకొని వాటిని అసలైన బంగారంగా చూపిస్తూ నగరంలోని ముత్తూట్ గోల్డ్ లోన్ సంస్థల్లో తాకట్టు పెట్టి రుణాలు పొందినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైనట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.ఈ వ్యవహారంలో కొక్కిరేణి సందీప్ (27), ముండాడ రామచందర్ (39) పరారీలో ఉన్నారని,వారిని పట్టుకునేందుకు ప్రత్యేకంగా గాలింపు కొనసాగిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.కేసు దర్యాప్తులో చురుగ్గా పనిచేసిన ఎస్ఐ వంశీ,హెడ్ కానిస్టేబుల్ ఓం ప్రకాశ్,కానిస్టేబుళ్లు శ్రీనివాస్,హరి,జానీ,నరసింహారావు,శ్రీధర్,సతీష్ తదితరులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

# పోరాటాల సంఘం ఎస్ డబ్ల్యూ ఎఫ్







● ఐక్యత,పోరాటాల పట్ల విశ్వాసం ఉన్న ఏకైక సంఘం

● సిఐటియు కోశాధికారి ఎమ్.సాయిబాబు

**టీ మీడియా,ఆగస్ట్19,ఖమ్మం :**

ఆర్టీసీలో జరగనున్న గుర్తింపు సంఘం ఎన్నికలు 38 వేలమంది ఆర్టీసీ కార్మికుల భవిష్యత్తు ను నిర్ణయించడానికని అందువల్ల కార్మిక సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాడుతూ కార్మిక హక్కుల పరిరక్షణ ఆర్టీసీ సంస్థ రక్షణే ధ్యేయంగా ఐక్య పోరాటాల సారథిగా ఉన్న స్టాఫ్ అండ్ వర్కర్స్ పెడరేషన్ ను ఆర్టీసీ కార్మికులందరూ బలపరచాలని భారత కార్మిక సంఘాల కేంద్రం(సిఐటియు) అఖిలభారత కోశాధికారి ఎం.సాయిబాబు పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం ఖమ్మం లోని మంచికంటి హాల్లో రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు అధ్యక్షతన ఏర్పాటైన రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో సాయిబాబు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభోపన్యాసం చేశారు.సమావేశంలో ముందుగా వీరాంజనేయులు సంతాప తీర్మానం ప్రవేశపెట్టగా ప్రతినిధులందరూ మౌనం పాటించి నివాళులర్పించారు. అనంతరం సాయిబాబు ప్రసంగిస్తూ 2019లో ఆనాటి ప్రభుత్వం కార్మిక సంఘాల పై ఆంక్షలు విధిస్తే ఆర్టీసీ లోని కార్మిక సంఘాలన్నీ మౌనం దాల్చాయని కేవలం ఎస్ డబ్ల్యూఎఫ్ మాత్రమే తన శక్తి మేరకు కార్మిక సమస్యలపై స్పందించి పోరాడిందన్నారు.ఎస్ డబ్ల్యూ ఎఫ్ సుదీర్ఘకాల పోరాటాల వల్లనే 2026 లో సమ్మె జరిగిందన్నారు.త్వరలో జరగనున్న గుర్తింపు ఎన్నికల్లో కార్మికుల వైపు నిలిచే కార్మిక సంఘం కావాలా? ప్రభుత్వానికి,యాజమాన్యాలకు అనుకూలంగా ఉండే సంఘాలు కావాలా కార్మికులు ఆలోచన చేయాలన్నారు.ఆర్టీసీలో కార్మికులు రిటైర్ అయ్యి ఏళ్ళు గడుస్తున్నా వారి రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందక పోవడం అత్యంత బాధాకరమన్నారు.ఆర్టీసీకి నష్టాలు వస్తున్నాయి అంటే అది ప్రభుత్వ విధానాల మూలంగానే అన్నారు.పెరుగుతున్న డీజిల్ రేట్లు బస్సు విడిభాగాల రేట్లు ప్రభుత్వాల విధానాల ఫలితమేనని కానీ నష్టాల పేరుతో కార్మికులపై పనిభారాలు పెంచడం విడ్డూరంగా ఉందన్నారు.వెంటనే పెంచిన పనిభారాలు తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విఎస్ రావు కార్యదర్శి నివేదిక ప్రవేశ పెడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికుల పని పరిస్థితులు,పెరిగిన పనిభారాలు సమస్యల పట్ల యూనియన్ల వైఖరి,విలీనం అంశం,యాజమాన్యం అంగీకరించి అంశాల అమలు విషయాలు వివరించారు.నివేదికపై వివిధ రీజయన్ ల నుండి ప్రతినిధులు చర్చల్లో పాల్గొన్నారు.సిఐటియు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ పేరుతో ఎలక్ట్రికల్ బస్సులను ఆర్టీసీలో ప్రవేశపెడతా ఉందని కానీ పర్యావరణానికి మనమేమీ వ్యతిరేకం కాదని కేవలం ఆర్టీసీని రక్షించాలని మాత్రమే మనం అడుగుతున్నామన్నారు. జనరల్ బాడీ ఆర్టీసీలో ఈడీల కమిటీ అంగీకరించిన అంశాలను వెంటనే అమలు చేయాలని,పెంచిన 80 శాతం అలవెన్సుల అమలుకు సర్క్యులర్ విడుదల చేయాలని,జూనియర్ అసిస్టెంట్ టెస్ట్ పాస్ అయిన వారందరికీ వెంటనే పోస్టింగులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వాటి పరిష్కారం కోరుతూ ఏప్రిల్ 25వ తేదీన డిపోలు మరియు రీజియన్ కేంద్రాల్లో నిరాహార దీక్షలు చేయాలని తీర్మానించింది.

**ఆర్టీసీ కార్మిక ప్రదర్శన**

ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం సందర్భంగా ఖమ్మం పాత బస్ స్టేషన్ నుండి బస్ డిపో మీదుగా మంచికంటి హాల్ వరకు ఆర్టీసీ కార్మిక ప్రదర్శన జరిగింది.,కార్మిక ఐక్యత వర్ధిల్లాలని,ఐక్య పోరాటాల వర్ధిల్లాలని ప్రదర్శనలో కార్మికులు నినదించారు.ప్రదర్శన అగ్రభాగంలో సిఐటియు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు వీరయ్య ఎస్ డబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు వీరాంజనేయులు,విఎస్ రావు,డిప్యూటీ జనరల్ సెక్రటరీ లింగమూర్తి,సిఐటియు ఖమ్మం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కళ్యాణం వెంకటేశ్వర్లు, తుమ్మ విష్ణువర్ధన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాణాల రాంబాబు వేము జాకబ్ ఖమ్మం రీజియన్ అధ్యక్ష కార్యదర్శులు గుండు మాధవరావు,పిట్టల సుధాకర్ ఆర్టీసీ శ్రామిక మహిళ రాష్ట్ర కన్వీనర్ జె.పద్మావతి ఏఐ ఆర్ టి డబ్ల్యూ ఎఫ్ తెలంగాణ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు సమావేశంలో సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్ నల్గొండ జిల్లా కార్యదర్శి సలీం ఎస్ డబ్ల్యూఎఫ్ రాష్ట్ర నాయకులు బత్తుల సుధాకర్,గీత,ఉపేంద్రాచారి,ఎల్లయ్య ఖమ్మం రీజియన్ నాయకులు డి,సరిత,కురువటి ప్రతాప్ యాసా నాగేశ్వరరావు,కూరపాటి వెంకట రామారావు,ఇసనపల్లి సామ్యూల్,బత్తుల నాగేశ్వరరావు,భూక్యా బాలకృష్ణ, గుగ్గిళ్ల రోశయ్య,చంద్రకోటయ్య,తాటి సుధాకర్,చింతల చెరువు వెంకట కృష్ణారెడ్డి,కుడుదుల వెంకన్న,తోకల బాబు,వి.రమేష్ గడ్డం వెంకటయ్య,చెరుకూరి రామకృష్ణ(ఆర్కే నాయుడు)తదితరులు పాల్గొన్నారు.